# పదిసత్యం?-పదసత్యం!



హేమగాత్రి

శార్వాణి యూనియన్ ప్రెసిడెంట్ పదవికి పోటీ చేస్తుందన్న వార్త యూనివర్సిటీ అంతా నిముషాలమీద పాకి పోయింది. కేంటిన్‌లో — లీజర్ అవర్స్‌లో — స్టాఫ్ రూమ్‌లలో — ఎక్కడ చూసినా ఇదే విషయం విచిత్రంగా చెప్పుకొంటున్నారు. శార్వాణి గురించి రకరకాల కథలు ప్రచారంలో వచ్చాయి. అందమైనా సమానమనుకునే విద్యాలయాల్లో కూడా ఆమ్మాయి పోటీగా నిలబడుతుందనే సరికి కల ఎంతయినా 'అబల' కదా మరి!)

'మన యూనివర్సిటీకో ఇందిరాగాంధీ'

'అమ్మాయి అందాన్ని చూసి వోట్లిస్తారనుకుంటుందేమో, పాపం!'

'ఎన్ని కబుర్లు చెప్పినా అమ్మాయి ప్రెసిడెంటయి ఏం చేస్తుందిలే!'

'ఫారిన్ ఛాన్సుకోసమా?—ఫస్టు క్లాసు కోసమా?'

'తగుదునమ్మా అని తయారవడంగాని అమ్మాయి అబ్బాయవుతుందా?'

'అమ్మాయిలు కూడా యిలా రాజకీయాల్లో విచ్చలవిడిగా తిరగడం...'

'విద్యార్థులు, విద్యార్థినులు, ప్రొఫెసర్లు—ఎవరిష్టం వచ్చినట్టు వాళ్ళు కామెంటు చేస్తున్నారు. శార్వాణి నిలబడుతుందన్న వార్త వినగానే మిగతా రెండు ప్యానల్స్ నాయకులకు చెమట్లు పట్టాయి. శారెత్తిపోయి రాయబారానికని లేడీస్ హాస్టల్ కొచ్చి పడ్డారు. కావలిస్తే సెక్రటరీ పోస్టయినా యిస్తాం గాని మూడో పేనల్ పెట్టొద్దని ఎవరి మట్టుకు వాళ్ళు కాళ్ళు పట్టినంత పని చేశారు. అయినా శార్వాణి కించిత్తు కూడా తన అభిప్రాయాన్ని మార్చుకోలేదు. దాంతో ఆమెకు పరిచయమున్న ప్రాణుల కోసం వేట ప్రారంభించారు. వీలైన వాళ్ళందర్నీ పట్టుకొచ్చి చెప్పించడం మొదలెట్టారు. ఇలాంటి పరిచయస్తుల్లో అప్పలస్వామి పేనల్ తాలూకు మనిషయిన శార్వాణి మేనమామగారబ్బాయి మొదలు సుబ్బారాయుడి పేనల్‌లోని శార్వాణి క్లాస్‌మేటు రూమ్మేటు బోయ్‌ఫ్రెండ్ వరకు ఉన్నారు. ఈ రికమెండేషన్లేమీ శార్వాణి ఖాతరు చెయ్యకపోవడంతో భయపెట్టడానికి ప్రయత్నించారు. ఇంటికి ఉత్తరాలు రాశారు—శార్వాణి రాజకీయాల్లో తలమార్చి చెడిపోతోందని. అర్ధరాత్రి ఆడవాని వెంట కేంప్లెస్‌కి తిరగగలవని బెదిరించారు. కొల్లోని ప్రొఫెసరు ఆమెను ప్రేమ 'డావ్' అనమని ఉత్తరం రాసినట్టు (ఎవరికో!) పుకారు పుట్టించారు. ఇలా సామదాన భేదదండోపాయాలన్నీ ఉపయోగించినా శార్వాణి మాత్రం పట్టు విడవలేదు. మళ్ళీమళ్ళీ బెదిరించి కూడా లాభం లేక ఆమె చేతిలో వోడిపోవడం ఖాయమని నిర్ణయించుకొని అప్పలస్వామి, సుబ్బారాయుడు—ఎవరి పేనల్ బలపర్చుకోవడంలో వాళ్ళు నిమగ్నులయ్యారు. శార్వాణి కూడా సెక్రటరీ, జాయింట్ సెక్రటరీ పోస్టులకు అబ్బాయిలను ఎన్నుకొని తన పేనల్ ప్రకటించింది. ఇలా ప్రారంభమయింది యుద్ధకాండ.

ప్రత్యర్థులు అప్పలస్వామి, సుబ్బారాయుడు అర్హులైన అభ్యర్థులు కారనే కారణం వల్లనే శార్వాణి పోటీకి దిగింది. వారిద్దరిపట్ల అధికసంఖ్యాకులైన అమ్మాయిల అసంతృప్తిని చూసిన తర్వాత శార్వాణి ఒకరోజు లేడీస్ హాస్టల్‌లో మీటింగ్ ఏర్పాటుచేసి మెజారిటీ ప్రోత్సాహంతో అభ్యర్థినిగా నిలబడ్డానికి సిద్ధపడింది.

అప్పలస్వామి పూర్వులు బాగా గడించి పోయారట. అదెలా తగలెయ్యాలో తెలియక ఎన్నికల కుపయోగించుకుంటున్నాడని ప్రజాభిప్రాయం! మందీమార్బలం ఉన్నవాడు. అధికారుల అండకూడా ఉందట. ప్రొఫెసరే అతన్ని ఎన్నికల్లో దింపాడని విద్యార్థులతోబాటు అధ్యాపకులు కూడా చెప్పుకుంటారు. ఈ ధనికవర్గాన్నెదిరించి పోరాడాలని – డబ్బుకి లొంగిపోయి క్లాసు తీస్తున్న ప్రొఫెసర్ల అన్యాయమార్గాల నరికట్టాలని విద్యార్థుల్లో విప్లవజ్వాలను రగిలించే అభ్యర్థి సుబ్బారాయుడు. రామాయణంలో పిడకలవేటలా సుబ్బారాయుడి ఆదర్శాలన్నీ కులం దగ్గర కుంటుపడ్డాయి. సంఖ్యాబలాన్ని పుంజుకోవడంకోసం కులాభిమానాన్ని లేవదీశాడు. చివరకు విప్లవశక్తులతో చేతులు కలిపాడు. ఈ రెండు వర్గాల లక్ష్యంమాత్రం ఎదుటివారి నణగదొక్కి తమ గొప్ప నిరూపించుకోవడమే. మేధావులకు నిలయమని చెప్పుకొనబడే విశ్వవిద్యాలయం రణరంగంగా మారింది. ఈ పదవీవ్యామోహ దురంధరుల్నణగ దొక్కాలని భద్రకాళిలా శార్వాణి నిలబడింది.

ఎన్నికల జాతర ప్రారంభమయింది. వివేకం, విజ్ఞానం మూలబడిన పుస్తకాల్లో తలదాచుకుంటున్నాయి. అనాగరిక దశలోకి దిగజారిపోయిన విద్యార్థులు అరుస్తున్నారు, గెంతుతున్నారు, మొగ్గలేస్తున్నారు, మోళీలు చేస్తున్నారు. కులమత ప్రాంతీయాభిమానాలు విశృంఖల విహారం చేస్తున్నాయి. విద్యార్థుల పతనానిస్కి గోడల మొహాలు నల్లబడిపోయాయి. చిరునవ్వులు, పలకరింపులు, నమస్కారాలు వద్దంటే మీదబడి జనాన్ని ముంచేస్తున్నాయి. మాకేం వక్తృత్వాలు లేవు 'మొర్రో' అన్నా ఉపన్యాసాలతో లేడీస్ హాస్టల్‌గోడల్ని బద్దలుకొట్టేయడం మానలేదు. ప్రజాసేవకులు, జనంకోసం సర్వం త్యాగం చేసేవాళ్లు ఎక్కువైపోయారు. అందరూ విద్యార్థిలోకాన్నుద్ధరించడాన్కి బద్ధ కంకణులైనవాళ్లే! మాటలు కోటలు (పోనీ యూనివర్శిటీ బిల్డింగ్సు) దాటుతున్నాయి. వాగ్దానాల వర్షం (అధమం ప్రేమించిన అబ్బాయిచ్చే హామీల్లా) కురుస్తుంది. కాలేజీలో రకరకాల పబ్లిసిటీ. ఎక్కడ చూసినా జనం...జనం...జనం...





(సుప్రీం కోర్టు తీర్పు ననుసరించి నడుపబడుచున్న సాహిత్య పోటీ నెం. **16**)

ముగింపు తేదీ : **7—5—71** కి సొల్యూషన్ **10—5—71** ఆంధ్రపత్రిక దిన పత్రికలో ఆంధ్రజ్యోతి దిన పత్రికలో

ఒక కూపను : **1—00.** ప్రతి **6** కూపనులకు ఒక కూపను ఉచితము. ప్రత్యేక కూపను: **1—00.** (ప్రత్యేక కూపను **1, 2, 3 4, 5, 6** ప్రశ్నలు ఆల్‌కరక్టు మరియు **ఒక తప్పుకు మాత్రమే.**) ప్రతి **4** కూపనులకు ఒక ప్రత్యేక కూపను ఉచితము. (ప్రత్యేక కూపను విడిగా **1—00** తో పంపవచ్చును. ఒకరు ఎన్ని ప్రత్యేక కూపనులైనా పంపవచ్చును.) ప్రతి **12** కూపనులకు రెండు కూపనులు మరియు **3** ప్రత్యేక కూపనులు ఉచితముగా లభిస్తాయి.

**ఆధారములు:—** (1) అహంను పెంచుకొన్న నాగరికత, శాస్త్ర పరిజ్ఞానము / వివేకాలు రావణ తపస్సులా చెడు పరిణామాలకు దారి తీస్తున్నాయి. (2) మన సాహిత్యంలో వున్న వింత/తమాషా అందులో ఎవరి మనో ధర్మాలకి తగినట్లు వారికి ప్రతిబింబాలు కనిపించటమే. (3) జీవితం బహుముఖమైంది. దాన్ని బంధించి ఒకే వైపుకు నడిపించ/ప్రవహింప చేయాలనుకోవడం వెర్రితనం. (4) సృష్టి ఆదినుండి స్త్రీయొక్క సౌందర్యమే/చిరునవ్వే సర్వానర్థాలకు మూలం. (5) ప్రపంచంలో ప్రేమ/నిజం కూడా అందరూ భరించలేరు. (6) ఏ స్త్రీ అయినా తను/తన్ను ప్రేమించేవారిని గురించి ఎన్నో ఊహలు పెంచుకొంటుంది. (7) శీలంలేని స్త్రీ శవతుల్యం/ప్రాణంలేని రూపం (8) మట్టికుండలాంటి మానవ జీవితానికింత మమతెందుకు/బాధెందుకు. (9) తనకు లేదన్న చింత కంటే, పరునికి ఉన్నదనే ఏడుపు/అసూయ ఎంతో దుస్సహమైనది. (10) ఒక మనిషికి మరో మనిషి సహాయం / ఆసరా యెప్పుడూ అవసరమవుతుంది. (11) ఒక మనిషి మంచి చెడ్డలు నిర్ణయానికి వారి పరివర్తనే/నడవడే గీటురాయి. (12) మానవునికి అన్నిటికంటె ఎక్కువగా దారిద్ర్యం / ఒంటరితనం, విచారాన్ని విరక్తిని కలిగిస్తుంది. (13) అనవసరమైన ఆవేశాలతో, పగలతో జీవితాలను నాశనం చేసుకోవడం/పాడు చేసుకోవడం మంచిదికాదు. (14) అదృష్టమన్నది లాటరీలాంటిది / వరంలాంటిది అది ఎప్పుడు లభిస్తుందో ఎవరమూ చెప్పలేం.

**నిబంధనలు :—**(1) తెల్ల కాగితముపైద పదములు వ్రాసి M. O. రశీదు కాని క్రాసు చేయని I. P. O. కాని, క్రేష్‌పోచరుకాని జతపరచవలెను. (2) **ఒకరే** ఎన్ని కూపనులైననూ పంపవచ్చును. ఒకరే ఎన్ని ప్రైజులయినను గెలుచుకొనవచ్చును. (3) రచయిత(త్రి) వాడిన పదమే సరియైనది. **తెలుగు పుస్తకముల** నుండి సేకరించిన ఈ వాక్యములు రచయినల, రచయిత(త్రి)ల పేర్లు, పేజీలతో సహా ప్రకటింపబడును. (4) ఒకరికన్న ఎక్కువమంది విజేతలున్నచో **బహు**మతుల మొత్తము సమముగా పంచబడును. (5) మేనేజిమెంటువారిదే తుది నిర్ణయము లావాదేవీలు తణుకు కోర్టులో పరిష్కరించుకోవాలి. (6) **ఆక్షేపణలున్నచో** ఫలితములు ప్రకటింపబడిన **10** రోజులలో రు. **10** M. O. చేస్తూ మాకు తెలియపర్చాలి. ఆక్షేపణలు నిజము కానిచో రు. **10** లు కోల్పోవుదురు. **ఫలితములు** ప్రకటింపబడిన **15** రోజుల తర్వాత అన్ని కాగితములు కాల్చివేయబడును. (7) ముగింపు తేదీనికూడ మీ ఎంట్రీలను (Express Deliver) **పంపవచ్చు** విజేతం లిస్టు, తరువాత పదావళి ఎంట్రీల కొరకు **25** పై. స్టాంపు జత పర్చాలి. (8) మీ ఎంట్రీలు, మనియార్డర్లు పోస్టల్ ఆర్డర్లు **శ్రీనివాస్ ట్రేడింగ్** కార్పొరేషన్ (రిజిస్టర్డు) తణుకు (ప. గో. జిల్లా)

అదో ఉత్సవం! అదో పండుగ, అదో తిరునాళ్ళు! అదో పిచ్చాసుపత్రి!

శార్వాణి కూడా కాద్దొగొప్ప తిరక్క తప్పడంలేదు. మిగతా అభ్యర్థుల్లా హాస్టళ్ళు స్కూళ్ళనుండి మొదలుపెట్టి ప్లేకార్డులు వేయించుకోవక పోయినా ఖరీదైనవీ రంగురంగులవీ వేయించకపోయినా మామూలు కరపత్రాలైనా వేయించక తప్పలేదు. అవతలివర్గాలు తమ ప్రయత్నాలు విరమించలేదు. అమ్మాయిల్లో చీలికలు తీసుకొనిరావడానికి బంధువుల్ని, బోయ్ ఫ్రెండ్స్‌ని, చివరకు అధ్యాపకుల్ని యథాశక్తి ఉపయోగిస్తున్నారు. శార్వాణి పానల్ని అణగదొక్కడంకోసం సెక్రటరీ అభ్యర్థిని భయపెట్టి 'బ్రైన్‌వాష్' చేసి అప్పలస్వామి వర్గంవాళ్ళు ఇంటికి పంపించేశారు. సుబ్బారాయుడి వర్గం జాయింట్ సెక్రటరీని రెండ్రోజులపాటు దాచేశారు. అయినా అధైర్య పడకుండా కొత్త సెక్రటరీని పెట్టుకొని శార్వాణి నిలబడింది. అమ్మాయిల్లో మాత్రం అనుకున్నంత ఐకమత్యం కనిపించడం లేదు. కొంతమంది అమ్మాయిలు మోజుపడి అబ్బాయిల పానల్స్‌కి పనిచేస్తున్నారు. (సజాతి ధృవాలు వికర్షించుకుంటాయి.) అప్పలస్వామి డిపార్ట్‌మెంటుకి సంబంధించిన అమ్మాయిలు ప్రొఫెసరుమీద భయంతో (మర్యాదగా చెప్పుకొంటే 'కాకా' కోసం) ఆ వర్గానికి చేస్తుంటే సుబ్బారాయుడి వర్గానికి వ్యక్తిగతాభిమానంతో (కులం గ్రటా ఎట్సెట్రటా చాలారకాలిది) కొందరు పనిచేస్తున్నారు. మొత్తంమీద లేడీస్‌హాస్టల్ మూడు చెక్కలయింది. (దయచేసి గురజాడ 'దేశమంటే మనుషులోయ్...' గుర్తుతెచ్చుకోండిక్కడ) అప్పలస్వామివర్గం వాళ్ళు సునీతను 'లేడీస్ రిప్రజెంటేటివ్'గా నియమించారు.

మా రూమ్మేటు కామాక్షిని సుబ్బారాయుడు వర్గంవారు లేడీస్ రిప్రజెంటేటివ్‌గా పెట్టడానికి ప్రయత్నాలు సాగిస్తున్నట్టు తెలిసింది. (ఎంత దమననీతి!) మొదట్లో మేమంతా శార్వాణికి అభయహస్తం ఇచ్చిన వాళ్ళం కావడంచేత (ప్రస్తుతం భస్మాసుర హస్తం పెట్టడం భావ్యంకాదు గనుక) కామాక్షికి సుబ్బారాయుడంటే ఇష్టమున్నా కొంచెం భయపడింది. కామాక్షికి హాస్టలులో కొంత పలుకుబడి లేకపోలేదు. అందుచేత శార్వాణి సలహాతో కామాక్షిని శార్వాణి పక్షం తరపున అభ్యర్థినిగా నిలబెట్టాలని మేమంతా ప్రయత్నించాం. కాని సుబ్బారాయుడికెక్కడ కోపం వస్తుందోనని కామాక్షి మాకు నచ్చచెప్పి మా మరో రూమ్మేటు (కంగారు పడకండి — గదికి ముగ్గురుంటే చాల తక్కువని అధికార్ల అంచనా) మోహినిని ఆపడానికి ఒప్పించింది. పోన్లే, కొంతలో కొంత నయమనుకున్నాం.

ఎలక్షను దగ్గిరపడింది. ప్రచారాలు ఉధృతంగా సాగుతున్నాయి. బోయిస్ హాస్టల్‌లో వివాదాలు లేడీస్ హాస్టల్‌లో ప్రతిధ్వనిస్తున్నాయి. బయట గూండాలను తీసుకొచ్చి సంఖ్యాబలాన్ని ప్రదర్శిస్తున్నారు. తమ యోగ్యతలనేకరువు పెట్టడంనుంచి వ్యక్తిగత దూషణల వరకు దిగజారారు అభ్యర్థులు. హాస్టల్‌లో ముఠాతత్వాలు ముదురుతున్నాయి. రహస్య వృత్తాంతాలు బహిరంగమవుతున్నాయి. నిజ స్వరూపాలు బయటపడుతున్నాయి. ఎలక్షన్ పేరుతో కొంతమంది అమ్మాయిలు, అబ్బాయిలు (సజాతీయులమాట సరేసరి) సన్నిహితులవుతున్నారు. రకరకాల స్లోగన్స్‌తో, పాటలతో భజన సంఘాలు తయారయ్యాయి. ఎవరూ ఒకనాలుకతో మాట్లాడ్డంలేదు. (అందరూ ఆదిశేషులే!) ఎక్కడ చూసినా కమిట్‌మెంట్లు ... బ్రైన్ వాష్‌లూ... సపోర్ట్‌లూ ... ఇన్ఫ్లుయెన్సులూ ... రిక్వెస్టులూ...థాంక్సులూ...నమస్తేలూ!

ఎలక్షన్ రేపనగా—శార్వాణి విరమించుకొంటుందనే వార్త యూనివర్శిటీ అంతా పాక్కింది. ఇన్నాళ్ళుగా శ్రమపడిన మేమంతా నిర్విణ్ణులమయ్యాం అది విని. తర్వాత శార్వాణి అది కేవలం పుకారని అందరికీ నచ్చజెప్పేసరికి తల్ప్రాణం తోకకొచ్చింది. ఎలక్షన్ రోజు ప్రెసిడెన్షియల్ స్పీచను ఎవరెలా ఇస్తారో వినాలని జనం కిటకిటలాడారు. ముఖ్యంగా శార్వాణి ఉపన్యాసం వినాలనే ఉత్సుకత! కాని శార్వాణి ఏం మాట్లాడిందో ఎవరికీ తెలియలేదు! (ఈలలు, కూతలు— అడవి మృగాలగోల!) మాయాద్యూతంలో ఓడిన పాండవవర్గంలా ఆ ప్రదేశంనుండి బయటపడుతున్న మాకు కొందరి సానుభూతి, ఔదార్యం. మరి కొందరు బలంలేని పానలందుకని గేలిచేశారు. అయినా విద్యార్థుల 'స్టామినా'మీద నమ్మకం సడలలేదు మాకు!

...ఎన్నికలు ముగిసాయి. అప్పలస్వామి బ్రహ్మాండమైన మెజారిటీతో నెగ్గాడు!

ఎలక్షను జరిగిన మర్నాడు (వానవెలసిన వాతావరణం) విచిత్రమైన వార్తలు తెలిసాయి. మాతో కలిసి మెలిసి పనిచేసిన చాలా మంది అమ్మాయిలు ఇతర పానల్స్‌కి అండర్‌గ్రౌండ్ వర్క్ చేశారట. కొంతమంది అమ్మాయిలు వేరే కారణాలు లేకపోయినా శార్వాణి ఎలాగూ నెగ్గదని ఇతర పానల్స్‌కి వోటు చేశారట. ముఖ్యంగా నా కజిన్ 'బేబి' సుబ్బారాయుడివర్గానికి వోటు వేసిందని తెలిసినపుడు నమ్మలేకపోయాను. కాని కామాక్షికూడా ఆ వర్గానికే పనిచేసిందని బేబి చెప్పినప్పుడు ఏడవలేక నవ్వేసాను.

ఆ రాత్రి మోహిని లేనప్పుడు కామాక్షిని కదిలేశాను.

'కామాక్షీ! మనం ఇన్నాళ్ళుగా రూమ్మేట్సుగా కలిసి, మెలిసి ఉంటున్నాం. సోదరులకంటె సన్నిహితులుగా మెలగుతున్నాం. ఇక ముందుకూడా ఇలాగే వుండాలంటే మనలో మనకు అరమరికలు, మన మధ్య రహస్యాలు ఉండకూడదు. అందుచేత నిన్నో విషయం అడుగుతాను. నిష్కర్షగా నిజం చెప్పేయ్.'

'తప్పకుండా' ఎంత సీరియస్‌గా అన్నానో అంత తేలిగ్గా నవ్వేసింది.

'నువ్వు సుబ్బారాయుడి వర్గానికి పని చేసావట?'

'అవును. ఎవరభిమానాలు ఎవరు పోనిచ్చుకున్నారు. రిప్రజెంటేటివ్ మోహిని ఎవరికి పనిచేసిందో అడుగు' నేను తెల్లబోయాను.

మరి మాట్లాడలేదు. రాత్రి మోహినిని ఒంటరిగా కలుసుకొని అడిగాను,

'ఎవరేం చెప్పినా నమ్మే పిచ్చి పిల్లవు నువ్వు. ఎవరితోనూ చెప్పనంటే ఒకరహస్యం చెపుతాను. నిన్న రాత్రి పుకారు ఎందుకొచ్చిందనుకున్నావ్. ప్రొఫెసరు కబురు పంపించి చివాట్లు పెడితే క్లాసురాదని భయపడి శార్వాణికూడా చివరకు అప్పలస్వామికి లోపాయకారీగా పనిచేసింది......' మోహిని మాట్లాడుతూనే వుంది. నా బుర్రమాత్రం పనిచెయ్యడం మానేసింది! ●